01ATP25F_01ATP25F.qxd 25-03-2024 PM 11:12 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 26 మార్చి 2024 | పేజీలు : 04


# శేష వాహనంపై నరసింహుడు



భక్తులకు దర్శనం ఇస్తున్న నారసింహుడు

**కదిరి, మార్చి 25 ప్రభాతవార్త**

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగాసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి భూదేవి సమేతుడైన నరసింహుడు భక్తులకు శేష వాహనంపై కనువిందు చేశారు. ఉదయం నిత్య పూజాహోమం అనంతరం యాగశాల నుంచిబయల్దేరి శ్రీవారు తిరు వీధుల్లో విహరించారు. కదిరి మల్లెల సౌరాభాను వెంట రాగా, విద్యుత్ దీప కాతుల నడుము స్వామివారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు తిరు వీధుల్లో బారులు తీరారు. ఉత్సవంలో ఆలయ ఈఓ వెండిదండు శ్రీనివాసులురెడ్డి, ఉత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

**నేడు సూర్య,చంద్రవాహనంపై..**

శ్రీవారి బ్రహ్మోత్సవంలో భాగంగా మంగళవారం స్వామివారు సూర్య, చంద్ర ప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం వేళ సూర్య ప్రభ రాత్రి వేళల్లో చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనం ఇస్తారు.

# ధర్మవరం రాజకీయం హాట్..హాట్..

- ధర్మవరం బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్
- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం
- టికెట్‌ను అడ్డుకుంటున్న పరిటాల శ్రీరామ్ వర్గం



పరిటాల శ్రీరామ్



గోనుగుంట్ల సూర్యనారాయణ



సత్యకుమార్

**అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ స్థానానికి రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బిజెపి జాతీయ కార్య దర్శి సత్యకుమార్‌కు దక్కే అవకాశం కనిపిస్తోంది. తాజాగా సత్యకుమార్ పేరు అనూహ్యంగా ధర్మవరం స్థానానికి తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. ధర్మవరం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి యువనాయకుడు పరిటాల శ్రీరామ్ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. బల ప్రదర్శనలకు కూడా దిగారు. కొన్ని సందర్భాల్లో ఇరు వర్గాలు గొడవ పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. టికెట్ కోసం వీరిద్దరు ప్రతిష్ట కు పోయి తీవ్రంగా ప్రయత్నించారు. గోనుగుంట్ల సూర్య నారాయణకు టికెట్ ఇస్తే ఓడిస్తామని అవసరమైతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగుతామని పరిటాల శ్రీరామ్ వివిధ రూపాల్లో టిడిపి అధిష్టాన వర్గంపైన పరోక్షంగా బిజెపి అధిష్టాన వర్గంపైన ఒత్తిళ్లు తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై కూడా ఒత్తిడి చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డిని కూడా తనకు టికెట్ కావాలని ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ విధంగా అన్ని కోణాల్లో పరిస్థితులు పరిశీలించిన తర్వాత బిజెపి తరుపున సత్యకుమార్ పేరును తెరపైకి తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఒకానొక సమయంలో సత్యకుమార్ గుంతకల్లుశాసనసభ స్థానానికి కూడా కోరుతున్నప్పటికీ ధర్మవరం శాసనసభ టికెట్‌ను ఖరారు చేసినట్లు, త్వరలో అధికారికంగా ప్రకటిస్తారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. అయితే మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతుదారులు ఈ అనూహ్య పరిణామంపై భగ్గుమంటున్నారు. ఇన్నాళ్లు.. గోనుకుంట్ల సూర్యనారాయణకే టికెట్ వస్తుందని అంగ బలం, ఆర్థిక బలం మెండుగా ఉన్న గోనుగుంట్ల సూర్య నారాయణ, ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గట్టిగా ఢీ కొంటాడని చెబుతున్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణకే టికెట్ ఇవ్వాలని ఆయన మద్దతు దారులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం వేసి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు మాత్రం టికెట్ తమకే వస్తుందని బలంగా చెబుతున్నారు.

**రాయలసీమలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలు బిజెపికి :**

రాయలసీమలో ధర్మవరం, బద్వేల్, జమ్మల మ డుగు, ఆధోని శాసనసభ స్థానాలు టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడం అధికారికంగా ఒకే అయిందని సమాచారం. ధర్మవరం స్థానానికి సత్యకుమార్, జమ్మల మడుగు శాసనసభ స్థానానికి దేవగుడి ఆదినారాయణరెడ్డి, ఆధోని శాసనసభ స్థానానికి పార్థడెంటల్ అధినేత పార్థసారధి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. బల్వేల్ శాసన సభ స్థానానికి గట్టి అభ్యర్థి కోసం బిజెపి అన్వేషిస్తోంది. రెండు దశాబ్దాలుగా బేద్వేల్ ఎస్సీ నియోజవర్గంలో కాంగ్రెస్, వైసీపీ అభ్యర్థులే వరుసగా గెలుస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ స్థానాన్ని పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ బిజెపికి కేటాయించడం చర్చనీయాంశమైంది.

# నేడో రేపో.. టిడిపి అభ్యర్థుల తుది జాబితా విడుదల

- అనంతపురం ఎంపి అభ్యర్థిగా జెసి పవన్‌రెడ్డి...? - అనంతపురం అర్బన్ స్థానానికి ప్రభాకర చౌదరి..? - గుంతకల్లు స్థానానికి గుమ్మనూరు జయరామ్..?



జెసి పవన్‌రెడ్డి



వి.ప్రభాకర్‌చౌదరి



గుమ్మనూరు జయరామ్



సత్యకుమార్

**అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులుగా బరిలో దిగే అభ్యర్థుల జాబితా అధికారికంగా మంగళ, బుధవారాల్లో ప్రకటించే అవకాశం ఉంది. ప్రజా గళంపేరుతో టిడిపి అధినేత జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు జిల్లా పర్యటనకు ముందే అభ్యర్థులను కూడా ప్రకటించనున్నారు. జాబితా కసరత్తు పూర్తి అయిందని, అధికారికంగా ప్రకటించడమేడ తరువాయి అని విశ్వసనీయ వర్గాల సమాచారం. తెలుగుదేశం పార్టీ తరుపున రాబోయే ఎన్నికల్లో బరిలోకి దింపేందుకు వివిధ సమీకరణలు, ఎత్తులు, పై ఎత్తులు పూర్తి చేసిన తర్వాత అభ్యర్థుల ఎంపికకు దాదాపు పూర్తి అయిందని సమాచారం. అందులో భాగంగా అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి యువ నాయకుడు జెసి పవన్‌రెడ్డి, అనంతపురం అర్బన్‌శాసన సభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, గుంతకల్లు శాసనసభ స్థానానికి మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్లను టిడిపి అధిష్టాన వర్గం ఖరారు చేసినట్లు తెలియవచ్చింది. అధికారికంగా వీరి పేర్లను మంగళవారం ప్రకటించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ధర్మవరం శాసనసభ స్థానానికి బిజెపి తరుపున సత్యకుమార్ పేరు దాదాపు ఖరారైందని బిజెపి రాష్ట్రస్థాయిలో శాసనసభ స్థానాలను ప్రకటించే సమయంలో సత్యకుమార్ పేరును ప్రకటించడం ఖాయంగా కనిపిస్తోందని, బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఈ విధంగా అనంతపురం లోక్ సభతోపాటు మూడు శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తే ఇటువైసీపీ అటు టిడిపి కూటమి పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించినట్లు అవుతుంది. ఇదిలా ఉండగా అనంతపురం లోక్ సభ స్థానానికి రోజు ఏదో ఒక పేర్లతో తెలుగుదేశం అధజిష్టానం వర్గం ఐవిఆర్ సర్వే నిర్వహిస్తోంది. ఐవిఆర్ సర్వేలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పేర్లనే చేరుస్తుఉండటం గమనార్హం. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థులుగా బరిలోకి దింపితే ఎలా ఉంటుందని తెలుగుదేశం పార్టీకి చెందిన అంబికా లక్ష్మినారాయణ, కమ్మూరి నాగరాజు, ప్రొఫెసర్ రాజేష్, పూల నాగరాజు పేర్లపై పలు సందర్భాల్లో సర్వే నిర్వహించింది. ఇందులో అంబికా లక్ష్మినారాయణ, హిందూపురం టిడిపి నాయకుడు కాగా, కమ్మూరి నాగరాజు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి మంచి మంచి ఓట్లు సాధించిన అభ్యర్థి. పివి.పార్థ సారధి, పార్థ సారధి పార్థ డెంటల్ అధినేత. హిందూపురంలోక్ సభ స్థానానికి ఐవిఆర్ సర్వే నిర్వహించిన అభ్యర్థులందరూ వాల్మీకిసామాజిక వర్గానికి చెందిన వారే. అయితే అనంతపురం టిడిపి టికెట్‌టు మాత్రం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డికే ఇవ్వాలని టిడిపి అధిష్టాన వర్గం ఓ నిర్ణయానికి వచ్చిందని ఫైనల్‌గా జెసి పవన్‌రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించడం ఖాయమని విశ్వసనీయ వర్గాల సమాచారం. టికెట్ ఆశించిన మిగతా అభ్యర్థులకు ఐవిఆర్ సర్వేలో మీకు అనుకూలంగా రాలేదని ఏదో విధంగా చెప్పాలని భావిస్తున్నట్లు జెసి పవన్‌రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు సమాచారం.

**అనంతపురం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర చౌదరి..? :**

అనంతపురం అర్బన్ స్థానానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అనంతపురం మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉంది. నగరంలో టిడిపి తరుపున బలమైన అభ్యర్థిగా బావించి ప్రభాకర్‌చౌదరి అభ్యర్థిత్వం పట్ల టిడిపి అధిష్టాన వర్గం మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి తరుపున భావన కొండవీటి, ఎద్దుల రవి,దగ్గుపాటి ప్రసాద్, కెఎం.జకీవుల్లా, అడ్వకేట్ ఆదెన్న, అడ్వకేట్ ఆదినారాయణ తదితర పేర్లు బలంగా వినిపించాయి. ప్రభాకర్ చౌదరితోపాటు వీరు కూడా టికెట్ కోసం వివిధ రూపాల్లో ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. గుంతకల్లు శాసనసభ స్థానానికి మంత్రి గుమ్మనూరు జయరామ్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు టిడిపి వర్గాల ద్వారా సమాచారం. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన గుమ్మనూరు జయరామ్‌కు సీటు గుంతకల్లులో కానీ, అటు ఆలూరులో కానీ టికెట్ ఇచ్చే అవకాశం లేదని, బలంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ టిడిపికి చెందిన విశ్వసనీయవర్గాల ప్రచారం ప్రకారం, గుమ్మనూరు జయరామ్‌కే టికెట్ ఇ వ్వనున్నట్లు ఆయన పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. గుంతకల్లు స్థానం కోసం టిడిపినియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి, యాదవ్, తదితరులు తీవ్రంగా ప్రయత్నించారు. ఇప్పటికీ ప్రయత్నిస్తూనే ఉన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ మాజీ ఎమ్మెల్యేగా పని చేశారు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. పెరుమాళ్ల జీవానందరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారాజనంలోకి వెళ్లిన విషయం తెలిసిందే. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజా గళం పేరుతో జిల్లాలో పర్యటించనున్నారు. చంద్రబాబు పర్యటనకు ముందే అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

# సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నాం..

- ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగన్‌దే విజయం - నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు



ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎం.వీరాంజినేయులు

**శింగనమల, మార్చి 25 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా ప్రజలందరూ జగన్‌కు మద్దతుగా ఓటు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుంటామని నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు, అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారాయణ పేర్కొన్నారు. సోమవారం వారు మండల పరిధిలోని లోలూరు, రఘునాతపురం, నాగలగుడ్డం, నాగలగుడ్డం తాండా తదితర ప్రాంతాల్లో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో 3వ రోజు గడపగడపకు వైఎస్ఆర్‌సిపి ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ నాయకులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి వీరాంజినేయులు, శంకర్‌నారాయణలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ

మిగతా 3లో...

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో సెబ్ పోలీసుల మెరుపుదాడులు

- రిటైర్డ్ బిఎస్‌ఎఫ్ జవాను ఇంట్లో భారీగా డిఫెన్స్ లిక్కర్ పట్టివేత
- అక్రమంగా మద్యం నిల్వ ఉంచుకున్న రిటైర్డ్ బిఎస్‌ఎఫ్ జవాను అరెస్టు..
- రూ.5.50లక్షల విలువ గల 303 డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు స్వాధీనం
- బెంగుళూరులోని ఆర్మీ క్యాంటీన్‌లో తను, తన సహచర రిటైర్డ్ జవాన్ల ద్వారా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడి
- మీడియాకు ఈ వివరాలు వెల్లడించిన సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ



పట్టుకున్న మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

**అనంతపురం మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పీ కెకె అన్బురాజన్ ఆదేశాలతో అనంతపురం సెబ్ పోలీసులు ఈ రోజు మెరుపు దాడులు నిర్వహించారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో స్థానిక శిల్పా లేపాక్షి నగర్‌లో జరిగిన ఈ దాడుల్లో రిటైర్డ్ బిఎస్‌ఎఫ్ జవాను ఎన్.హనుమంతు రెడ్డి ఇంట్లో భారీగా డిఫెన్స్ లిక్కర్ పట్టుకున్నారు. అక్రమంగా మద్యం నిర్వహించుకున్న హనుమంతురెడ్డిని అరెస్టు చేసి 303 డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు (750 ఎంఎల్) స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.5.50 లక్షలు ఉంటుంది. నార్పల మండలం తుంపెర గ్రామానికి చెందిన ఇతను జవానుగా రిటైర్డ్ అయ్యాక నార్పలలో బట్టల దుకాణం నిర్వహిస్తున్నాడు. భార్యా పిల్లతో కలసి శిల్పా లేపాక్షి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. బెంగుళూరులోని ఆర్మీ కాంటీన్‌లో తను, తన సహచర రిటైర్డ్ జవాన్ల ద్వారా కొనుగోలు చేసి వాటిని అనంతపురంలో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో బాటిల్‌పైన సుమారు 250 దాకా అధికంగా విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీకి పక్కా సమాచారం అందింది. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో అనంతపురం సెబ్ స్టేషన్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్స్‌పెక్టర్ వి.యల్లయ్య, హెడ్ కానిస్టేబుళ్ల వెంకటనారాయణ, సతీష్, కానిస్టేబుళ్ల నారాయణస్వామి, నరసింహారెడ్డి, తదితరులు బృందంగా వెళ్లి శిల్పా లేపాక్షి నగర్‌లోని హనుమంతరెడ్డి ఇంట్లో దాడులు నిర్వహించి 303 బాటిళ్ల డిఫెన్స్ లిక్కర్‌ను మద్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.




మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ

# కుటాలపల్లిలో టీడీపీ కార్యకర్త దారుణ హత్య

- సంఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, మాజీ మంత్రి పల్లె
- డాగ్ స్క్వాడ్‌తో హంతకుల ఆచూకీ కోసం గాలింపు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

**నల్లమాడ మార్చి 25 ప్రభాతవార్త**

మండలంలోని కుటాలపల్లికి చెందిన తెలుగుదేశం కార్యకర్త దుద్దుకుంట అమర్‌నాథ్‌రెడ్డి(42) దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం రాత్రి పొలం వద్దకు వెళ్లిన ఆయన్ను గుర్తు తెలియన వ్యక్తులు తల, ముఖం,మెడపై దారుణంగా నరికి చంపారు. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు వివరాలిలా ఉన్నాయి. అమర్నాథ్‌రెడ్డి, సుధమ్మ దంపతులు. వీరికి స్వాతి, లిఖిత్‌కుమార్‌రెడ్డి సంతానం. అమర్నాథరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉండేవాడన్నారు. అతను వ్యవసాయంలో పాటు పాడిపరిశ్రమపై ఆధారపడి కుటుంబాన్ని పోషించేవాడు. గ్రామానికి కిలోమీటరు దూరంలోని వ్యవసాయ పొలంలో షెడ్డు నిర్మించుకొని అక్కడే ఆవులు, గేదెలను కట్టేసేవాడు. ప్రతిరోజు పశువుల వద్దకు అమర్‌నాథరెడ్డి కాపలాగా వెళ్లి రాత్రి సమయంలో అక్కడే పడుకుని ఉదయాన్నే ఆవులతో పాలు పిండుకొని ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి 8గంటలకు ఇంట్లో అన్నం తిని పాల క్యాను తీసుకొని తాను పొలం వద్దకు వెళ్తున్నాని భార్యకు చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. సోమవారం ఉదయం 6గంటలైనా ఇంటికి రాకపోడంతో భార్య సుధమ్మ భర్త సెల్‌కు ఫోను చేసింది. రింగవుతున్నా తీయకపోవడంతో ఆదే గ్రామంలో ఉండే అక్క కుమారుడు శ్యామ సుందర్‌రెడ్డికి ఫోన్ చేసి రాత్రి పొలం వద్దకు వెళ్లిన మీ చిన్నాన్న ఇంటికి రాలేదు. ఫోను చేసినా తీయడం లేదు. నీవు పొలం వద్దకు వెళ్లి చూసిరా అంటూ సుధమ్మ చెప్పింది. పొలం వద్దకు శ్యాంసుందర్‌రెడ్డి అక్కడికి సయీపంలోని మామిడి తోటలో చిన్నాన్న అమర్నాథరెడ్డి హత్యకు గురై మృతిచెంది ఉండడాన్ని గుర్తించి ఫోన్ ద్వార కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశాడు. కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా దారుణ హత్యకు గురై ఉండాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు.

**మృతదేహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**

కుటాలపల్లిలో టీడీపీ కార్యకర్త హత య్కకు గురైనట్లు విషయాన్ని సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ వాసుదేవన్‌తో కలిసి సోమవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. హంతుకు ఆచూకీ కోసం డాగ్ స్క్వాడ్‌ను సైతం రంగంలోకి దింపారు. కేసును త్వరితగతిన విచారించి హంతుకులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పోలీస్ ఇబ్బందికి ఆదేశించారు.

**మాకు న్యాయం చేయండి**

మాకు గ్రామంలో ఎవరితోను ఎలాంటి విభేదాలు, ఆర్థిక, భూ తగాదాలు లేవు. నా భర్తను ఎవరు ఎందుకు చంపారో తెలీదు. నా భర్తను చంపిన వారిని గుర్తించి మాకు న్యాయం చేయాలి అంటూ మృతుని భార్య సుధమ్మ నల్లమాడ పోలీసులకు అందజేసిన లిఖితపూర్వక ఫిర్యాదులో కోరింది. పోస్తుమార్టం నిమిత ం కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

**టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురికావడం బాధాకరం మాజీ మంత్రి పల్లె**

దారుణ హత్యకు గురైన విషయం తెలుసుకొని సోమవారం కుటాలపల్లి గ్రామానికి వెళ్లి హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యకు గల కారణాలకు కుటుంబ సభ్యలకు అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయంపై స్థానిక పోలీసులు, ఎస్పీ, డీఎస్పీలతో దారుణ హత్య విష యాన్ని అడిగి తెలుసు కున్నారు. ఇలాంటి సంఘటనలు ముమ్మ ందు పునరావృతం కాకుండ పోలీసులు కఠిన చర్యలు తీసు కోవాలని పోలీసులను కోరారు.



హత్యకు గురైన అమర్నాథరెడ్డి

# అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలవ...

### వైసీపీ నుండి 50కుటుంబాలు టిడిపిలో చేరిక...

బొమ్మనహాళ్, మార్చి 25 ప్రభాతవార్త:


ఆంజినేయస్వామిని దర్శించుకుంటున్న కాలవ శ్రీనివాసులు

మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నేమకల్లు ఆంజినేయస్వామి దేవాలయంలో సోమవారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాలవకు


పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ

పూర్ణకుంభంతో స్వాతం ఫలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం హనుమంతరెడ్డి నివాసంలో వైయస్ఆర్ పార్టీకి చెందిన 50కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరూ కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా స్వామి దర్శనం అనంతరం జనసేన, టిడిపి నాయకులు కాలవ శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశులు, మాజీ సర్పంచ్ హనుమంతరెడ్డి, గాలి బసప్ప, రమేష్, వట్టేప్ప, గాదిలింగ, కొత్తపల్లి మహేంద్ర, చంద్రహాస్ పాల్గొన్నారు.

# వైసీపీ వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు..

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 25 ప్రభాతవార్త


వైసీపీని వీడి టిడిపిలోకి చేరుతున్న నాయకులు

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కళ్యాణదుర్గం మండలం హులికల్లు గ్రామానికి చెందిన వైసీపీ నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో తెలుగుదేశంపార్టీలోకి చేరిన 50 కుటుంబాలు, సురేంద్రబాబు గెలిస్తే అభివృద్ధితో, సాగు, తాగు నీరు అందుతాయన్ననమ్మకం, చంద్రబాబునాయుడు కచ్చితంగా మహిళలకు,యువతకు భవిష్యత్తు కల్పిస్తారన్న నమ్మకంతో పార్టీలో వచ్చామని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు సహకరించండి

### - అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 25 ప్రభాతవార్త


అమిలినేని సురేంద్రబాబును సత్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బాగుండాలంటే కచ్చితంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకు కళ్యాణదుర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇచ్చి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# స్థానికంగా ఉంటాం.. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయం..

### - ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు..


ప్రచారం నిర్వహిస్తున్న అమిలినేని కుటుంబ సభ్యులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 25 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారం లో భాగంగా కళ్యాణ దుర్గం మున్సిపాలిటీ 7వ వార్డు విద్యానగ ర్‌లో కళ్యాణదుర్గం టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి అమిలి నేని సురేంద్రబాబు కోడలు ఇషిత పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతోపాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, తాము స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# ఎలుగుబంటి దాడిలో మహిళకు గాయాలు

కంబదూరు మార్చి 25 ప్రభాతవార్త

ఎలుగుబంటి దాడిలో మహిళకు గాయాలయిన సంఘటన మండల పరిధిలోని గుద్దెళ్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివారల్లోకి వెళితే మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో బోయ పార్వతమ్మ అనే మహిళ పొలం పనులు ముగించుకొని ఇంటికి తిరగి వస్తుండగా ఎలుగుబంటి దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాడిలో గాయపడిన మహిళను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి చికిత్సనిమిత్తం తరలించారు. ఘటనపై స్పందించిన ఫారెస్టు అధికారులు ఆసుపత్రికి వెళ్లి మహిళ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# కొండూరు నుండి టిడిపి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

### - టిడిపి గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
### - బాలయ్యను మూడవసారి గెలిపించుకుందాం

లేపాక్షి, మార్చి 25 ప్రభాతవార్త


ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో సోమవారం కొండూరు నుండి తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కొండూరులో వెలసిన శివాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తేదేపా నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాసరావు, నాయకులు నాగరాజుల నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు అమలు చేయనున్న మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న పథకాలను నీరు కార్చిందన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం అమలవుతున్న పథకాలతో పాటు తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలోని సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణను మూడవసారి కనీవిని ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిరివరం కృష్ణప్ప, ఆనంద్‌కుమార్, రామాంజనమ్మ, కొండూరు సర్పంచు సిద్ధార్థ, నాగలింగారెడ్డి, మారుతిప్రసాద్, చంద్రశేఖర్‌గౌడ్, డైరీ శ్రీరామప్ప, నరసింహమూర్తి, టిఎన్ఎస్ఎఫ్ అభి, ఆవులరెడ్డి, ఎన్‌బికె మూర్తి, జనసేన పార్టీ నాయకులు బాలాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29న వాహనాల వేలం

హిందూపురం, మార్చి 25 ప్రభాతవార్త

అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 22 ద్విచక్ర వాహనాలకు ఈ నెల 29వతేదీన హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్ వద్ద వేలం నిర్వహించనున్నట్లు సెబ్ సిఐ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు 5 వేల రూపాయలు డిపాజిట్‌తో పాటు పాన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని ఆయన తెలిపారు.

# టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య తోపులాట

చిలమత్తూరు. మార్చి 25 ప్రభాతవార్త

చిలమత్తూరులోని ఆలయం బయట టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎస్ఐ గంగాధర్ జోక్యం చేసుకోవడంతో సమస్య సద్దుమనిగింది. ఇదిలా వుండగా దేవుని ఎదుట ఇలాంటి తోపులాట చర్య జరగడం మంచిదికాదని, పుణ్య కార్యక్రమాల్లో ఓపిక అవసరమని, రథోత్సవానికి రాజకీయరంగును పులమడం సబబుకాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దాదాపు 30సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న ఓ పెద్ద మనిషికి రాజకీయనాయకుల సెగ సరళీకృత పదజాలం గాడి తప్పి మాట్లాడడం పట్ల ఆ పెద్దమనిషి తీవ్ర నిరాశకు గురయ్యారు.

# క"రెంట్"పెట్టి కాదు బాబోయ్

### -నిర్లక్ష్యానికి పరాకాష్ట -నిద్రపోతున్న విద్యుత్ ఉన్నతాధికారులు

చిలమత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త


మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన ఇనుప కమర్షియల్ పెట్టె

రథోత్సవం సందర్భంగా మెయిన్‌రోడ్డుపై రథాన్ని లాగేందుకు విద్యుత్ తీగలు అడ్డురావడంతో ఆ శాఖ అధికారులు సోమవారం వాటిని కట్ చేయడంతో నేరుగా అవి మెయిన్‌రోడ్డుపై వున్న ఇనుప పెట్టెపై పడ్డాయి. కాకపోతే అధికారులు అప్రమత్తంగా ముందే వ్యవహరించి విద్యుత్ సరఫరా ఆపి చర్యలు తీసుకోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రతి ఏటా ఇక్కడ రథోత్సవం సందర్భంగా విద్యుత్ తీగలు తొలగిస్తేనే రథం కదులుతుంది. ఇలాంటి తరుణంలో ఇటీవల ఇనుప పెట్టె ఏర్పాటు పట్ల పంచాయతీ సిబ్బందికి, ఇటు అధికారులకు ఈ పెట్టె తీవ్ర సమస్యగా మారింది. రాజకీయ బలం వున్న వ్యక్తులు మెయిన్‌రోడ్డుపైనే కమర్షియల్ ఇనుప పెట్టె అర్ధరాత్రి ఏర్పాటు.. ఉదయం తోపుడుబండ్లు వాడే వారిలో కొందరు ఆందోళన, బాడుగ పంచాయతీకు ఆదాయం వస్తుందని ఓ పాలకుడు నియంతలా మాట్లాడడం, దీంతో ప్రభాతవార్త నిజంగా ఏ వేళ విద్యుత్ తీగలు తెగితే ఇలాగే పెట్టె మీదకు పడతాయని ప్రశ్నించగా వారు ఖచ్చితంగా ఇలాగే పడడంతో పాటు సమీపానే ట్రాన్స్‌ఫార్మర్ వుండడం వర్షాకాలంలో ఉరుములు వల్ల అర్త్ సాసింగ్ అయితే నేరుగా ఐరన్ పెట్టెకు విద్యుత్ ప్రసారం అయ్యే ప్రమాదం వుందని హెచ్చరించారు. గతంలోనే పెట్టె మరో ప్రాంతానికి తరలించాలని ఫిర్యాదులు చేసినా కూడా ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. వాటాలకు అలవాటుపడిన అధికారులకు ప్రాణనష్టం జరిగితే తప్పా మోక్షం కలగదేమోనన్న తరహా ప్రవర్తన విద్యుత్, పంచాయతీ అధికారుల్లో నెలకొంది.

# మండలంలో కేంద్ర బలగాల కవాతు

కంబదూరు,మార్చి 25,ప్రభాతవార్త:


కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కంబదూరు మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు గాను ప్రజలు స్వేచ్ఛగా.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ

నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు పటిష్టమైన భద్రత చర్య లు చేపడతామని కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సోమవారం కంబదూరు మండల పరిధిలోని నూతిమడుగు,తిప్పేపల్లి,కర్తనపర్తి,రాళ్లపల్లి ఇతర గ్రామాలలోని ప్రధాన సెంటర్లలో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.అనంతరం డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి వివాధాలకు తావులేకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కవాతులో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్ఐలు ఆంజనేయులు, రాంభూపాల్,బిఎస్ఎస్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్,రాజన్ త్యాగి,కుల్దీప్ సింగ్,రాథోడ్‌లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బటర్‌ఫ్లై హైమాక్స్ లైట్లు వెలుగవా..!

### - దాదాపు మూడేళ్ళుగా బైపాస్‌లో చిమ్మచీకట్లు
### - పట్టించుకోని హైవే అధికారుల తీరుపై విమర్శలు

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త


హైమాక్స్ బటర్‌ఫ్లై లైట్లు వెలుగకపోవడంతో పట్టణ బైపాస్‌లో చిమ్మచీకట్ల దృశ్యం

ఉరవకొండ పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో స్థానిక రాములమ్మ గుడి మొదలు నెరమెట్ల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై హైమాక్స్ లైట్లు దాదాపు మూడేళ్ళుగా వెలుగడం లేదు. దీంతో పట్టణ శివారు కాలనీల నుండి పట్టణంలోని రాకపోకలు సాగించే ప్రజలతోపాటు జాతీయ రహదారి గుండా ప్రధాన కూడళ్ల దాటి వెళ్లే చిన్న పెద్ద వాహనాలు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తోంది. ఇక్కడ కొత్తగా లైట్లు ఏర్పాటు చేసిన నెలల తరువాత వాటికి విద్యుత్ సరఫరా అందించడంతో కొన్ని నెలలు మాత్రమే అవి వెలిగాయి. ఈ క్రమంలో నిర్వహణ లోపం, నాశిరకమైన పరికరాలు ఉయోగించిన కారణంగా సగానికిపైగా లైట్లు వెలుగులు అందించలేకపోయాయి. ఇప్పుడు ఏకంగా మొత్తం లైట్లే వెలుగకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిని నిర్మించిన హైవే అథారిటీ అధికారులు లైట్లు వెలుగకపోయినా పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్వహణ (మెయింటనెన్స్) బాధ్యతలతోపాటు లైట్ల బాధ్యతలు కూడా హైవే అధికారులపైనే ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే బైపాస్‌లోని హైమాక్స్ బటర్‌ఫ్లై లైట్ల నిర్వహణ బాధ్యతను మేజర్ గ్రామ పంచాయతీ తీసుకుంటుందని దాదాపు ఏడాది క్రితం పంచాయతీ పాలకవర్గం నిర్ణయించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అటు హైవే అధికారులు పట్టించుకోక ఇటు తామే నిర్వహణ బాధ్యతలు తీసుకుంటామన్న మేజర్ గ్రామ పంచాయతీ పట్టించుకోకపోవడంతో ప్రజలకు మాత్రం ఇక్కట్లు తప్పడంలేదు.

# ఏప్రిల్ 15వరకు గడువును ఓటరు నమోదు సద్వినియోగం చేసుకోండి

### - ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

ధర్మవరం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త


ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అందరికీ ఓటు హక్కు కల్పించేందుకు కేంద్ర ఎన్నికల అధికారి కార్యాలయం ఆదేశాల మేరకు ఏప్రిల్ 15వ తేది వరకు గడువు పెంచడం జరిగిందని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కొత్త ఓటు నమోదుకు మరో చివరి అవకాశమును యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు అర్హులనే తెలిపారు.ఓటు నమోదుకు ఆధార్‌కార్డు లేదా 10వ తరగతి మార్కుల లిస్టు, ఒక పాస్‌ఫోటో, సెల్ నెంబర్‌తో కూడినచిరునామాలు సమర్పించాలని వారు తెలిపారు. కావున యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓటు హక్కును పొంది మంచి సమాజమును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, ఓటు హక్కుతో ఓటును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బిజెపిని మరిచిపోయిన అమిలినేని : తెలుగుదేశం పార్టీ

శెట్టూరు, మార్చి 25 ప్రభాతవార్త


ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

పొత్తులో భాగంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి అమిలినేని సురేంద్రబాబు ఎన్నిక ల ప్రచారంలో ఎక్క డా కూడా బిజెపికి సంబంధించిన కార్యకర్తలు కానీ నాయకులు కానీ ఎక్కడ కనబడటం లేదని మండల వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ఎందుకంటే ఎప్పుడు అయినా కానీ ఎలక్షన్‌లో సర్పంచు ఎలక్షన్ కానీ ఎంపిటిసి, జడ్పిటిసి, ఎలక్షన్‌లో ప్రతి చోట బిజెపి అభ్యర్థులు బలంగా ఉన్న ఏకైక మండలం శెట్టూరు మండలం, ఈ మండలంలో గత రో జుల నుంచి ప్రచారం నిర్వహిస్తున్నా అమిలినేని కుటుంబం ఎక్కడ కూడా బిజెపి పార్టీ కార్యకర్తలను నాయకులను ప్రచారానికి వచ్చిన సందర్భాలు అసలు లేవు ఎందుకని మండల నాయకులను ప్రభాతవార్త పలకరిస్తే ఇప్పటి వరకు మాకు ఎటువటి అమలినేని తెలుగుదేశం పార్టీ నుంచి ఆహ్వానం అందలేదని తెలిపారు. వారి కుటుంబ సభ్యులే ఎక్కువ ఉన్నారు. అందుకని మా పార్టీ వాళ్లని మరిచిఉంటారని తెలియజేశారు. మండలంలోని ఐదుకల్లులో ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీలను, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ప్రతి ఇంటికి తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత విద్యకు దరఖాస్తు గడువు పెంపు

ధర్మవరం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 31 వరకు గడువు అవకాశమును కల్పించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌నాయక పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్‌పాఠశాలల్లో వచ్చే విద్య సంవత్సరానికి (2024-25) విద్యా హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రతి కూల పరిస్థితుల్లోని పిల్లలైనా అనాధలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓబిసి వర్గాలకు 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలు కల్పించబడునని తెలిపారు. వీరందరికీ విద్యా హక్కు చట ం కింద ప్రైవేట్ స్కూల్ ఆన్ ఎడిట్ స్కూల్‌లో 25 శాతం సీట్లు కేటాయించబడునని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తల్లిదండ్రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని సచివాలయం లేదా ఇంటర్నెట్, ఎంఈఓ కార్యాలయంము, మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ నెంబర్‌తోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో విద్యార్థి పేరు, ఆధార్ నెంబర్ లేదా తల్లిదండ్రుల ఆధార్ నెంబర్‌తో ఇతర వివరాలు నమోదు చేయాలని, ఆన్లైన్‌లో కనిపించే పాఠశాలల్లో నచ్చిన వాటిని ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ లాటరీ ద్వారా స్కూల్‌లను కేటాయించడం జరుగుతుందన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### - పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత

పెనుకొండ, మార్చి 25 ప్రభాతవార్త


ప్రచారం నిర్వహిస్తున్న సవిత

సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత అన్నారు. సోమవారం పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీ, ఎన్‌టిఆర్ కాలనీ, అంబేద్కర్ సర్కిల్, మె యిన్ బజార్, ఆర్టిసి బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయ సర్కిల్, గాంధీ సర్కిల్‌లో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి సవిత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని చేసుకునేందుకు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీరాములు, రఘువీరాచౌదరి, దాదు, రమణమ్మ, షౌకత్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోనుగుంట్లకు ధర్మవరం సీటు ఇవ్వాలని నేడు భారీ ర్యాలీ

### - పెద్దఎత్తున తరలిరానున్న జనం

ధర్మవరం టౌన్, మార్చి 25 ప్రభాతవార్త

గోనుగుంట్ల సూర్యనారాయణకు ధర్మవరం సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో శుక్రవారం భారీగా ర్యాలీ నిర్వహించనున్నట్లు గోనుగుంట్ల అనుచరవర్గం పిలుపునిచ్చింది. వీరి పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి జనం విశేషంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. స్థానిక మారుతీ రాఘవేంద్రస్వామి ఆలయం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ సాగుతుందని వారు తెలిపారు. గోనుగుంట్లకు సీటు దక్కకపోవడంలో పెద్ద కుట్ర దాగిఉందని, దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అందరి సహకారం అవసరమని వారు పేర్కొన్నారు. ఉత్తమ నాయకుడు, ఉన్నతమైన వ్యక్తిత్వం, ఆదుకునే మానవత్వం, ధాతృత్వం, ప్రశాంత చిత్తం కలిగిన గోనుగుంట్ల సేవలు ధర్మవరం ప్రజలకు అవసరమని వారు తెలిపారు. గోనుగుంట్ల అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# పట్టుబడిన అక్రమ మద్యం

రామగిరి, 25 ప్రభాతవార్త


మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

కర్ణాటక నుంచి అక్రమ మద్యంను తరలిస్తున్నటువంటి ముత్యాలప్ప (72) తండ్రి ముత్యాలన్న, మద్దెల చెరువు గ్రామం కనగానపల్లి మండలం అను వ్యక్తిని ఎగువపల్లి చెక్‌పోస్టు వద్ద పట్టుకొని అతని వద్ద నుంచి 200 డబుల్ కిక్ విస్కీ (90ఎంఎల్) టెట్రాపాకెట్లను, ఒక యాక్టివాను స్వాధీనం చేసుకునొ కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పంపామని రామగిరి ఎస్ఐ ఒక తెలిపారు.

# వైసీపీ నుంచి 21 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరిక

పెనుకొండ, మార్చి 25 ప్రభాతవార్త


పార్టీలోకి చేరుతున్న దృశ్యం

వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి 21 కుటుంబాలు చేరాయి. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత సమక్షంలో పరిగి మండలం గణపతి పల్లి గ్రామానికి చెందిన 7 కుటుంబాలు కురుబ నారాయణప్ప, మాజీ వాలెంటీర్ మారుతి, కురుబ రమేష్, కురుబ సురేష్, కురుబ జగదీష్ వడ్డే రవి, వడ్డే రాజేష్, కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సోమందేపల్లి మండలం కొనతట్టు పల్లి గ్రామానికి చెందిన 7 వైపీపీ కుటుంబాలు కుమార్,నరసింహా సయ్యద్ బాషా, కురుబ ఆదెప్ప, కె.రాము, లక్ష్మిపతి, తదితర కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పెనుకొండమండలం గొల్లపల్లిగ్రామానికి చెందిన రామాంజినేయులు, పెద్దన్న, గంగాద్రి, వెంకటరాముడు, సురేష్, వైసీపీ నుంచి తెలుగుదేశంలో చేరారు. సవిత పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

# వైభవంగా కనుమ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవం

పావగడ, మార్చి 25 ప్రభాతవార్త


కనుమ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవం

పావగడలో సోమవారం హోలీ పౌర్ణమి సందర్భంగా కనుమ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి రథాన్ని రకరకాల పూలతో అలరించారు. 12.45 గంటలకు స్వామివారి రథాన్ని లాగారు భక్తులు రథంపైకి అరటిపండ్లను వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అక్కడికి వచ్చిన భక్తులకు కొందరు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళం ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగను పంపిణీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

### -టీడీపీ కార్యకర్తలచే అందజేసిన పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త


ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని 3వ వార్డులో నివాసముండే అనారోగ్యంతో ఆదివారం మరణించిన లారీ డ్రైవర్ అబ్దుల్లా కుటుంబానికి టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఆర్థికసాయం అందజేశారు. స్థానిక టీడీపీ నాయకుల ద్వారా పేద కుటుంబానికి కలిగిన కష్టాన్ని తెలుసుకున్న ఆయన వారి ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేసింది.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలి - కరణం హరికృష్ణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

విజయవాడలో కె.ఆర్.సూర్యనారాయణ అధ్యక్షతన ఆవిష్కరింపబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యా కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్య వేదికలో ఎన్‌టిఏ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ కో చైర్మనగా ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. సాధారణ, సగటు ఉపాధ్యాయ, ఉద్యోగ గొంతుకగా ఐక్యవేదిక పని చేస్తుందని వివరించారు. ప్రతి సమస్యపై మూలాన్వేషణ, శాస్త్రీయ శోధన పరిష్కార సాధన దిశగాఐక్య వేదిక పయని స్తుందని చెప్పారు. ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు జరగాలన్నారు. ఓపిఎస్ పునరుద్ధరణే అంతిమ లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. 12వపిఆర్‌సి తత్వర అమలు జరగాలని సకాలంలో కరువు బత్యాల చెల్లింపులు జరగాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఏ, ఎస్ఎల్ఎస్, ఏపిజిఎల్ఐ బకాయిలు వెంటనే చెల్లింపులు జరగాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసుకు శాశ్వత పరిష్కారం రూ పొందించిన మెరుగైన విద్యా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు. ఒకటవ తేదినే జీతాలు, పెన్షన్ల చెల్లింపు చట్టబద్ధం చేయాలనిచెప్పారు. గ్రామ/వార్డు సచివా లయం ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. ఏపిఎస్ ఆర్‌టి సి ఉద్యోగుల విలీన సమస్య పరిష్కారం వెంటనే చేయాలన్నారు. మెరుగైన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు జరగాలని తెలిపారు. ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు ఇండ్ల స్థలాల కేటాయింపు జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు జరగాలన్నారు.



కరణం హరికృష్ణ

**ఐక్య వేదిక కో చైర్మన్ ఎన్నికల పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎన్‌టిఏ :**

ఐక్య వేదిక రాష్ట్ర కోచైర్మన్‌గా కరణం హరికృష్ణ ఎన్నిక కావడం పట్ల ఎన్‌టిఏ (నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్) అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు పివి.శ్రీనివాసులు నాయకులు రాంభూపాల్‌రెడ్డి, వెంకటేష్‌బాబు, బాలసుబ్రహ్మణ్యం,రవిశంకర్, తిమ్మరాజు, వెంకటరమణ, రాఘవేంద్ర, ఆదిశేషయ్య, శేషాచార్యులు, సత్యనారాయణ, ఎస్.వేణుగోపాల్, మహబూబ్‌ఖాన్, వెంకటేశ్వర ప్రసాద్, ఖాజావలి, వహీద్, మురళీ మూర్తి, నాగరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నీతి, నిబద్ధత, సమస్యలపై నిరంతర పోరాటం, కృషి ఈ స్థాయికి కారణం అని తెలిపారు. నిరంతర శ్రామికుడు సాధనా శోధకుడు, విశ్రమించని పోరాట యోధుడు కరణం హరికృష్ణ అభివర్ణించారు. ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడుగా పేర్కొన్నారు.

# పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి : అపస్

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) జిల్లా కార్యాలయంలో ఈ రోజు (సోమవారం) అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అపస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సిహెచ్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ..

ప్రభుత్వ జాయింట్ స్టాఫ్ కౌన్సి ల్‌కు రాతపూర్వకంగా ఇచ్చిన విధంగా మార్చి 31వ తేది లోపల ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయా లని, అనంతపురం జిల్లాలో ఇంగ్లీస్ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించి బదిలీ లలో కోరుకున్న స్థానానికి పంపాలని, అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలకు పిడి, ప్రధానో పాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, అనంతపురంజిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అమరా చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గోపిచంద్, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి పిఎస్‌పి నాయుడు, రమేష్, ఉమామహేశ్వర్, జిల్లా మహిళా కన్వీనర్ సృజ నారాణి, ఉపా ధ్యా యులు ఆదిశేషు, వేణుగోపాల్, నరసింహారెడ్డి, నాగప్ప, జైపాల్‌రెడ్డి, రమేష్, శ్రీనివాసులు, మోహన్, నాగభూషణ, ఆదిమూర్తి, ప్రభాకర్, రామ్మూర్తి, రవి, సత్యనారాయణ, గిరి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - సిండికేట్‌నగర్‌లో ఇంటీంటీకి ప్రచారంలో టిడిపి నేతలు

అనంతపురం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో ఇంటీంటీకి ప్రచారం నిర్వహించి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీల బాగోగులు గురించి ఆలోచించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడునేన్ని కావున నారా చంద్రబాబు నాయుడును సిఎం చేసుకోవాలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే రైతులు,ని రుద్యోగులు, మహిళాలు,ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి పార్థసారధి,ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీ తమ్మ ఇద్దరికి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిల్లా నాగరాజు,బద్దెల మంజునాథ్,అలీఫిరా, అంజినేయులు,అక్కులప్ప, బుల్లెట్ రఫి, ఓబుళపతి,మల్లికార్జున, కుమార్‌బాబు, అంజి, నాగేంద్ర,రాజా, ఎర్రిస్వామి, వెంకటరాముడు,దస్తగిరి,లింగమయ్య,శ్రీరాములు,కిష్ట,వెంకట,రామాంజి,మంజు, ఈశ్వరయ్య,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం సూపర్ సిక్స్ కరపత్రం మహిళకు అందజేస్తున్న టిడిపి నాయకులు

## వైఎస్సార్‌సిపితోనే రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి సాధ్యం - రూరల్ మండల వైసిపి నేతలు

అనంతపురం రూరల్,మార్చి24ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి మళ్ళీ గెలుపొందితేనే సంక్షేమ పథకాలు కొనసాగింపు సాధ్యమవుతుందని వైఎస్సార్‌సిపి నేతలు పేర్కొన్నారు. సోమ వారం అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయితీలో ఇంటీంటీకి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అందించిన పథకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల బాగో గులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రి చేసుకో వాలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయ ంలో రైతులు,ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి అలోచన చేసుకో వాలన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంత మందివద్ద పోయే వారే గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు,మతలాలకు,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభు త్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నా రు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్య ర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యద ర్శి నాగేశ్వరరెడ్డి, మండల కన్వీ నర్ గోవిందొడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య, జెడ్పిటిసి చంద్రకమార్, సర్పంచులు గురుప్రసాద్, సావిత్రీ శ్రీనివాసులు,కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి ,కృ ష్ణయ్య, ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సునీల్ దత్తారెడ్డి,సినియర్ నాయ కులు నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, మనోహర్, శంకర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ సాకే ఆనంద్,యూత్ కన్వీనర్ శ్రీనివాసులు, పూలకుంట భాస్కర్‌రెడ్డి ,చిరంజీవి, ఓబిలేసు,రాయల్ సుబ్బు, నరేష్, చెన్నారెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగార్జున ,వెంకట రామిరెడ్డి, నాగభూషన్, లింగారెడ్డి,రమేష్‌నల్లప్ప,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆకుతోటపల్లిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళాలను కోరుతున్న నాయకులు

## జిల్లా కేంద్రంలోని హమాలీకాలనీలో టూ టౌన్ పోలీసులు దాడులు - విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం

అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి

అరెస్టు అయిన నిందితుడు భరత్‌రెడ్డి (36) తండ్రి వైఎస్. హనుమంతరెడ్డి హమాలి కాలనీ, ఇతను మాజీ సైనికోద్యోగుల కార్డులను సేకరించి బెంగుళూ రులోని ఆర్మీ క్యాంటీన్‌లో మ ద్యం బాటిళ్లు కొనుగోలు చేసి ఇక్కడ వాటిని అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకునేవాడు. పారిన్ బ్రాండ్ మద్యం కూడా బెంగుళూరులో కొని ఇక్కడికి అక్రమంగా తీసుకొచ్చాడు. ఈ సమాచారం టూటౌన్ సిఐ క్రాంతికుమార్ అందడంతో జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు.. అనతపురం డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో, టూ టౌన్ సిఐ క్రాంతికుమార్, ఎస్సైలు రుషేంద్రబాబు, సలామ్‌ఖాన్‌లు, సిబ్బంది బృందంగా వెళ్లి హమాలీ క్యాలనీలోని ఓ అపార్టుమెంట్‌లో నిల్వ ఉంచిన 39 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



పట్టుకున్న మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

## :వైసీపీ నాయకురాలి కూతురు మరణానికి సంతాపం తెలిపిన ఎంపిపి





నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, మార్చి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన వైసీపీ మహిళా నాయకురాలు రమాదేవి కూతురు పావని ఆరోగ్యం బాగా లేక మరణించింది. విషయం తెలుసుకున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ఆమె కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## విద్యార్థి నాయకుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్, మార్చి 25ప్రభాతవార్త:

అనంత ఆర్ట్స్ కాలేజీలో ఆది వారం కొంతమంది అగ్రకులాల నాయకులు ఎస్సీ విద్యార్థి నాయకుడు వేమన్నపై దాడి చేయడం జరిగిందని దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయ కులు ఎల్లన్న,నారాయణ స్వామి, చిన్న పెద్దన్న, ఓబిలేసు, సత్యమయ్య, మురళి, శివయ్య, హనుమంతులు తెలిపారు. సోమవారం గాయపడిన విద్యార్థి నాయకుడు వేమన్నను వారిని ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థి నాయకుడు వేమన్న ను అనంత నగరంలోకి రాకుండా కొంతమంది అగ్రకులాల నాయకులు అడ్డుకుని నువ్వు యూనివర్శిటీలోనే ఉండాలని కులం పేరుతో దూషించి ఆయనపై దాడి చేయడం జరిగిందన్నారు.వేమన్నపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



విద్యార్థి సంఘ నామకుని పరామర్శిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

## ఆసిఫ్ నుంచి ప్రాణహాని ఉంది
### - ఎస్పీ కార్యాలయం ముందు హిజ్రాల ఆందోళన

అనంతపురం కల్చరల్, మార్చి 25 ప్రభాతవార్త

నగరంఒలని పాతూరులోని నివాసం ఉంటున్న ఆసిఫ్ అనే హిజ్రా గ్రూప్ , బద్రి అనే హిజ్రా గ్రూపునకు మధ్య వ్యవహారం వివాదాస్పదం మారింది. దీంతో బద్రి హిజ్రా గ్రూపుకు సంబంధించిన వారిని ఆసిఫ్ అనేక సందర్భాలలో ఇబ్బందిపెడుతున్నారని వన్‌టౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బద్రి గ్రూప్‌కు సంబంధించి అన్యాయం చేస్తున్నారంటూ, ఎస్పీ కార్యాలయం ముందు నగ్నంగా నిరనస తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసిఫ్ అనే వ్యక్తి ద్వారా తమకు ప్రాణహాని ఉందని, గత20 రోజుల నుంచి ఎక్కడ కూడా అడుక్కోవడానికి కూడా వెళ్లలేదని, తామెలా బతకాలని, ఇలా జీవించాలి, మాకు న్యాయం చేయాలని వారు మీడియాతో తెలిపారు. అనంతరం డిఎస్పీ వీరరాఘవరెడ్డికి వినతిపత్రం అందజేశారు.



మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నాం..

**( మొదటి పేజీ తరువాయి )** వైకాపా చేసిన మేలును వివరించారు. వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని సశ్య శ్యామలంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని, రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపిలతోపాటు ఎన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి కుట్రలు పన్నినా జగనన్నను తాకలేరని విమర్శించారు.

గత టిడిపి పాలనలో పాలకులు దోచుకోవడానికే పాలించారని వైఎస్ఆర్‌సిపి ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి, ఎంపి అభ్యర్థికి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం వచ్చాక చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, వైసీపీ జిల్లా మహిళా నాయకురాలు బండి లలితా కళ్యాణి, ఎంవి.నారాయణ, మైనింగ్ డైరెక్టర్ జయసుధ, తరిమెల భాస్కర్‌రెడ్డి బండ మీద పల్లి నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గీతాబాయి, శ్రీనివాసులు నాయక్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు
### - అనంతపురం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, మార్చి 25 ప్రభాతవార్త

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని, ఆయనను ముఖ్య మంత్రిని చేసుకునేందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అనంతపురం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సలకం చెరువు, బందార్లపల్లి గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధిని పక్కదారి పట్టించిన ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వ ర్‌రెడ్డి, గోరంట్ల మారుతినాయుడు, పెరవలి చిదానంద నా యుడు, మాజీ మండల కన్వీనర్ చిదంబరదొర, మాజీ ఎంపిపి లక్ష్మిదే వమ్మ, రాఘవరెడ్డి, సలకం చెరువు నాగ లింగ, మాజీ ఎంపిటిసి ఇంద్రావతి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, తిరు పాల్, భయన్న, సి.వెంకటేష్, బండి వెంకట నారాయణ, బిజెపి నాయకులు ఓబిరెడ్డి, రహంతుల్లా, విశ్వనాథ్‌రెడ్డి, బోయ సత్యనారాయణ, నాగముని, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



ప్రజలకు కరపపత్రాలను పంపిణీ చేస్తున్నటిడిపి నేతలు



ప్రచారానికి పెద్ద ఎత్తున వచ్చిన టిడిపి నేతలు

# యువతీ యువకులకు మంచి భవిష్యత్తు రావాలంటే టిడిపితోనే సాధ్యం
### - రాష్ట్ర అధికారప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, మార్చి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో యువతీ యువకులకు మంచి భవిష్యత్తు రావాలంటే తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర అధికారప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుంజేపల్లి, నల్లపరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. వైసిపి అధికార ంలోకి వచ్చిన తరువాత బడుగు, బలహీనవర్గాల ప్రజలు మూడు పూటలా పట్టెడన్నం తినలేక పోతున్నారన్నారు. యువతీ యువకులకు మంచి భవిష్యత్తు రావాలం టే టిడిపితోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, మండల కన్వీ నర్ ఎర్రినాగప్ప, పిట్టు రంగారెడ్డి, ఆలం నాగార్జుననాయుడు, జనసేన రామకృష్ణ, గుంజేపల్లి కుళ్లాయప్ప, శేఖర్‌రెడ్డి, జయరామ్, నరసింహులు, నాగేంద్ర, బాలచక్రవర్తి, భాస్కరయ్య, అశోక్, రామ మోహన్, గోవర్ధన్, ఆదెప్ప, శ్రీ రాములు, నారాయణస్వా మి, మంగపట్నం సత్యనారాయ ణరెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, శోధనపల్లి గోపాల్, లక్ష్మి నారాయణ, పిఎల్ లక్ష్మి నారాయణ, బండ పల్లి కుళ్లాయప్ప, నాగభూషణ, చంద్రబాబు, తుపాకుల భాస్కర్, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ఆలం నరసానాయుడు, నాయకులు

# వైసీపీ పాలనలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత
### -నగర మేయర్ వసీం

అనంతపురం సిటీ, మార్చి 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వ ంలోనే రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యయి స్తున్నారని నగర మేయర్ వసీం, పేర్కొన్నారు. నగరంలోని మసీదుల బయట వైసీపీ మైనార్టీ నేతలు సోమవారం మైనార్టీలను కలిసి ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, మైనార్టీ విభాగంజిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, మార్కెట్ యార్డువైస్ చైర్మన్ ఫయాజ్,జిల్లా వక్స్ బో ర్డు అధ్యక్షులు కాజగన్‌ఫర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగతనేత వైఎస్ఆర్ నాలుగు శాతంరిజర్వేషన్ల నుమైనార్టీలకు అభివృద్ధి విద్య, ఉద్యోగ రంగాల్లో మైనార్టీ యువత నిలిచేలా అవకాశం కల్పించారన్నారు. తండ్రి బాటలో నేడు ముఖ్య మంత్రి మైనార్టీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గుర్తింపును కల్పిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగ రంలో మైనా ర్టీల సంక్షేమానికి రాజ కీయ అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా నగర మేయర్ తో పాటు 9 మంది కార్పోరేటర్లుగా, మార్కెట్‌యార్డు చైర్మన్ లుగా, మైనార్టీ కారో పరేషన్‌డైరెక్టర్లుగా జిల్లా వక్ఫ్ బోర్డు అధ్య క్షులుగా నగర మైనార్టీలకు అవకాశం కల్పించారన్నారు. మైనార్టీలకు మేలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డితోపాటు, ఎంపి అభ్యర్థికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామని వారు కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నేతలు షేక్ జావెద్, బాషా, అబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీలకు బ్రౌచర్లను పంపిణీ చేస్తున్న మేయర్, మైనార్టీ నేతలు

# గుండెపోటుతో శ్రీబాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ మృతి

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

నగరంలో రుద్రంపేటలో ఉన్న శ్రీ బాలాజీ విద్యామందిర్ కరస్పాండెంట్ కనేకంటి రామిరెడ్డి (50) సోమవారం సాయంత్రం తన స్వగృహంలో గుండెపోటులో మృతి చెందారు. బుక్కరాయసముద్రం సమీపంలో ఓ గ్రామానికి చెందిన కె.రామిరెడ్డి అనంతపురంలో రుద్రంపేటలో స్థిరపడ్డారు. తల్లిదండ్రులు, భార్య, పిల్లలతో కలిసి శ్రీ బాలాజీ విద్యా మందిర్ పాఠశాలను స్థాపించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్‌గా, రాష్ట్ర ఛీప్ కో-ఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. ఆయన అప్పుడప్పుడు కమలానగర్‌లో ఉన్న అపుస్మా జిల్లా కార్యాలయానికి వెళ్ళేవారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం దాదాపు 6ః20 గంటల సమయంలో అపుస్మా జిల్లా కార్యాలయానికి వెళ్ళి అక్కడ పది నిముషాలకే ఛాతిలో నొప్పి ఉందని, తాను ఇంటికెళ్తానని అక్కడే ఉన్న సాటి కరస్పాండెంట్లతో చెప్పారు. వాళ్లు ఆసుపత్రికి వెళ్తామని చెప్పగా...వద్దు ఇంట్లో మందులున్నాయని, తాను ఇంటికెళ్లి మందులు వేసుకుంటానని చెప్పి బైకులో ఇంటికి వెళ్ళారు. ఇంటికి వెళ్ళిన తర్వాత ఛాతీలో, వెనుక వైపు నొప్పి ఉందని ఇంట్లో వాళ్లకు చెబుతుండగానే క్రిందపడిపోయారు. వెంటనే ఇంట్లో వాళ్లు స్పందించి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని వైద్యులు నిర్ధారించారు. మృతుడుకి భార్య పార్వతి (ప్రభుత్వ పాఠశాల పిడి), ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. ఆయన మృతిదేహాన్ని తన స్వగృహానికి తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి, జిలాన్ల ప్రధాన కార్యదర్శి జి.చంద్ర, రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, పలువురు కరస్పాండెంట్లు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు బోరుమని విలపించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియజేశాను.

.రెండు వారాల క్రితమే తండ్రి మృతి ః .శ్రీ బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ కె.రామిరెడ్డి తండ్రి కె.జయ రామిరెడ్డి దాదాపు రెండు వారాల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. మూడు రోజుల క్రితమే తండ్రి కార్యక్రమాలు పూర్తి చేశాడు. అంతలోనే కొడుకు కూడా గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం.

మంచికి మారుపేరు రామిరెడ్డి ః శ్రీ బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్ కె.రామిరెడ్డి మంచివాడుగా పేరు తెచ్చుకున్నారు. తన పాఠశాలల్లో చదివే చాలా మంది పిల్లలకు ఫీజులలో రాయితీలు ఇవ్వడం, ఎవరైనా వచ్చి సహాయం అడిగితే లేదని చెప్పకుండా తన చేతనైన సహాయం చేసేవారు. చాలా వివాహాలకు బట్టలు, తాళిబొట్టు, ఇలా పలు రకాలుగా తన చేతనైనా సహాయం చేస్తూ అందరిలో మంచి వ్యక్తిగా నిలిచారు. ఆయన ద్వారా సహాయం పొందిన వారంతా ఆయన మృతిని జీర్ణియించుకోలేక బోరుమని విలపిస్తున్నారు.



కె.రామిరెడ్డి (ఫైల్)

**నేడు విద్యాసంస్థలకు సెలవు ః** .శ్రీ బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్, అపుస్మా రాష్ట్ర ఛీప్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కె.రామిరెడ్డి గుండెపోటులో మృతి చెందినందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటిస్తున్నట్లు అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే టికెట్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కేటాయించాలి
### - టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మినారాయణ

అనంతపురం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే టికెట్‌ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నాయకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించాలని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుకు టిడిపి డాక్టర్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.లక్ష్మిప్రసాద్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్ని విధాలుగా వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి అనంత వెంకట రామిరెడ్డికి ధీటైన సరైన అభ్యర్థి వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అని పేర్కొ న్నారు. టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా అనంతపురం జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమావ్యక్తం చేశారు.



పిఎం లక్ష్మినారాయణ

## అనంతపురం అర్బన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించండి
### - నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అబ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని వెంటనే ప్రకటించాలని అనంతపురం నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి పేర్కొన్నారు. సోమవారం విజయశ్రీరెడ్డి మాట్లా డుతూ.. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనంత వెంకట్రామిరెడ్డి ప్రకటించిన ప్రచారంలో దూసుకుపోతుంటే తెలుగుదేశం పార్టీ మాత్రం ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించకపోవడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు నాయకులు అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభాకర్ చౌదరిని అభ్యర్థిగా ప్రకటిస్తే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమ న్నారు. ఇప్పటికైనా అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని త్వరగా ప్రకటిచాలని ఉన్న అనుమానాలను తొలగించాలని వారు కోరారు.



విజయశ్రీరెడ్డి

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని ప్రకటించాలి - కుల సంఘ నాయకుల డిమాండ్





మాట్లాడుతున్న కుల సంఘాల నాయకులు

అనంతపురం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త

అనంతపురం టిడిపి ఎమ్మె ల్యే అభ్యర్థిగా వైకుంఠం ప్రభా కర్ చౌదరిని ప్రకటించాలని దళిత, ప్రజా సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. దళిత ప్రజాసంఘాల రాష్ట్ర నాయ కు లు కెపి.నారాయణస్వామి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమా వేశం నిర్వహించి మాట్లా డారు. అనంతపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరా మిరెడ్డి ఒక బలమైన నాయకుడని, ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డిని సరైన పోటీ తెలుగుదేశం పార్టీలో ఒక్క ప్రభాకర్ చౌదరి మా త్రమే అన్నారు. కావున వెంటనే ప్రభాకర్ చౌదరికి సీటు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఆనంద్, దాసగాని కుళ్లాయప్ప, చెన్నకేశవులు, మధు, హనుమంతు, బంగి నాగ, హరి భూషణ్, ఈశ్వరయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, BADVELI NAGA VENKATA KUSUMA (old name) W/o.BADVELI ARAVIND, D.No. 13-737, Revenue Colony, Anantapur Town, Anantapur Dist. A.P. State 515001, have changed my name to **UDATHU NAGA VENKATA KUSUMA** for all future purposes.

# ఉంతకల్లు రిజర్వాయరు ఊసేత్తని జగన్...
## మాజీ మంత్రి కాలవ



తన చివరి సెల్ఫీని దిగుతున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, మార్చి 25 ప్రభాతవార్త:
దశాబ్దాల కాలంగా తుంగభద్ర ఆయకట్టు ఎగువ కాలువ ఆయకట్టుకు సక్రమంగా నీరందక రైతులు పడుతున్న ఇబ్బందులను తీర్చడానికి ఉంతకల్లు రిజర్వాయరును ప్రతిపాదించామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా ప్రతి పాదిత ఉంతకల్లు రిజర్వాయరు పై సోమవారం ఆయన చివరి సెల్ఫీ విడియోను విడుదల చేశారు. ఆయకట్టు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో హెచ్చెల్సీ 108వ కిలోమీటరు వద్ద సుమారు 18 కిలోమీటర్లు కాలువ తవ్వి, నేమకల్లు, ఉంతకల్లు, మధ్యలో ఐదు టిఎం సిల సామర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాలని టిడిపి హయాంలో తాను ప్రతి ప్రతిపాదనలను సిద్ధం చేయించామని తెలిపారు. సదరు రిజర్వాయర్ వల్ల జిల్లాలో ఎక్కడ తాగు నీటి అవసరం ఏర్పడినా ఇక్కడి ను ండే నీటి సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. రిజర్వాయరు నిర్మాణానికి 2016 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం రూ. 1180కోట్లు ఖర్చు అవుతుందని టిడిపి హయాంలో అంచనా వేశామన్నారు. చంద్రబాబు దూర దృష్టితో రిజర్వాయర్ నిర్మాణానికి సమగ్ర నివేదిక తయారీ కోసం రూ. 4.50కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. విజయవంతంగా నివేదికను కూడా తయా రు చేయించామని తెలి పారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రె డ్డి ఐదేళ్ల కాలంలో ఉం తకల్లు రిజర్వాయరుపై కనీ స శ్రద్ధ కనపరచక పోవడం అత్య ంత బాధ్యతరా హిత్యమ న్నారు. 2020జు లైలో జగన్ రాయదుర్గం పర్యటనలో ఉం తకల్లు రిజర్వాయర్ పూర్తి చేస్తానని మాయ మాటలతో రైతులను మోసం చేశాడన్నారు. నేమకల్లు ఆంజినేయస్వామి రిజర్వాయ ర్(ఎన్ఏబి ఆర్)పేరుతో రూపొందించిన ప్రతిపాదనలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ పాలనలో సాంకేతిక, పాలన పరమైన అనుమ తులు ఇచ్చి టెండర్లను పిలవచ్చని కాలవ సూచించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల డి.హీరే హాళ్, కణేకల్లు, బొమ్మనహాళ్ రైతులు హెచ్చెల్సీ ద్వారా రెండు పంటలు పండించుకోవచ్చని కాలవ తెలిపారు. వచ్చే చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలందరి ఆశీస్సులతో ఉంతకల్లు రిజర్వాయ రును పూర్తి చేస్తానని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

# వైభవంగా శ్రీసుబ్రమణ్యస్వామి రథోత్సవం



విన్యాసాలు చేస్తున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న దీపిక, శాంతమ్మ



మజ్జిగ పంపిణీ చేస్తున్న నగేష్



రథోత్సవంలో పాల్గొన్న మింటు, ఉదయ్

హిందూపురం టౌన్, మార్చి 25 ప్రభాతవార్త
హిందూపురం పట్టణంలోని పళనినగర్ ఇందిరానగర్‌లో సోమవారం శ్రీ సుబ్రమణ్యస్వామి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఇక్కడ స్థిర పడిన తమిళ వాసులు ప్రతి ఏడాది శ్రీసుబ్రమణ్యస్వామి రథోత్సవం సం దర్భంగా మండల దీక్షలో వున్న భక్తులు శరీరానికి ఇనుప కొక్కీలతో వేలా డుతూ ప్రత్యేక విన్యాసాలు చేశారు. తమ మొక్కుబడులు నెరవేరి నందుకు స్వామివారికి ప్రతి ఏడాది ఇలా తమ భక్తిని చాటుకుంటారు. భక్తుల విన్యా సాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. ఈ పూజా కార్యక్రమాల్లో హిందూ పురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపి అభ్యర్థి శాంతమ్మలు పాల్గొన్నా రు. శ్రీసుబ్రమణ్య స్వామి రథో త్సవం సందర్భంగా భారతీయ జనతాపార్టీ పట్టణాధ్యక్షులు నగేష్ దాదాపు 500 మంది భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపి ణీ చేశారు. అదేవిధంగా వైసిపి యువనాయకుడు మనోజ్ (మింటూ) పూజల్లో పాల్గొని రథోత్సవ కార్యక్ర మానికి విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్‌కుమార్, చందన్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వహిందూపరిషత్ గౌరవాధ్యక్షులు చారుకీర్తి హాజరైన భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.

# 50 కాకుంటే 5వేల సెల్ఫీలు తీసుకో నాకేంటి...
## నేను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్న పనులు చేయడానికి అవకాశం రాలేదు...
## కేవలం రాజ్యం లేని రాజుగా ఉన్నా... మెట్టు



మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం, మార్చి 25 ప్రభాతవార్త:
50కాకుంటే 5వేలు సెల్ఫీలు తీసుకొన్నిలే నాకేంటి... నేను ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉన్న పనిచేయడానికి అవకాశాలు రాలేదని, కేవలం రాజ్యంలేని రాజు గా ఉన్నానే తప్పా అధికారాలు లేకపోయ్యాయి. నేను తెలుగుదేశంలో ఎమ్మెల్యేగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో నామమాత్రంగానే ఎమ్మెల్యేగా ఉన్నాను. ఏమీ జరిగేవి కావని రాయదుర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం తన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. మాజీ మంత్రి కాలవ శ్రీని వాసులు తాను చేసిన అభివృద్ధి పనులకు మారోసారి ప్రజలకు తెలిపే క్రమం లో సెల్ఫీ కార్యక్రమం నిర్వహిస్తున్న మీరు చేసిన అభివృద్ధి పనులు ఏవైనా ఉన్నాయా విలేఖర్లు అడిగిన ప్రశ్నకు సమాదానంగా పై విధంగా అన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే నాలుగేళ్లలోనే బిటిపికి క్రిష్ణాజలాలు తీసుకువస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడు మూడు నెలల్లో బిటిపికి నీరు తెస్తామని రెండుసార్లు రాయదుర్గంకు వచ్చి చెప్పినా పనులు ప్రారంభమైనా చేయలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పకుండా రూ.203కోట్లు విడుదలచేసి పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఓడిపోతామన్న భయంతోనే వాలంటర్లపై అభాండాల** – తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే వాలంటర్లపై రకరకాలుగా అభాం డాలు వేస్తు న్నారని మెట్టు గోవిందరెడ్డి పేర్కొ న్నారు. విలే ఖర్లతో మా ట్లాడుతూ శ్రీకా ళహస్తి ఎమ్మె ల్యే అభ్యర్థి బొజ్జల సుదీర్‌రెడ్డి వాలంటర్లను ఉగ్రవాదులుగా పేర్కొనడం తగదన్నారు. వాలం టర్లు పేదలకు అందుతున్న సంక్షేమ పథకాల ను ఇంటి వద్దకే వెళ్లి పారదర్శ కంగా ఎలాంటి లంచాలు లేకుం డా అందిస్తున్నారని దీంతో సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రజలు జగన్‌వైపు ఉంటున్నారని తెలుసుకున్న తెలుగు దేశంపార్టీకి భయం పుట్టుకుం దన్నారు. గతంలో జన్మభూమి కమిటిలు తమ కు నచ్చిన వారికే సంక్షేమ పథకాలు ఇచ్చే వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణా ధ్యక్షులు అరవ శివప్ప, నాయకులు పొరాళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# నమో..నారసింహాయ - వైభవంగా నారసింహుడి రథోత్సవం
## - మార్మోగిన గోవింద నామస్మరణ - వెల్లివిరిసిన సేవాభావం - భక్తులతో జనసంద్రం



జనసందోహం నడుమ సాగుతున్న రథోత్సవం



శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి



భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

చిలమత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త
నమో..నారసింహాయా అంటూ గోవింద నామస్మ రణతో చిలమ త్తూరు పురవీధులు మారుమ్రో గా యి. సోమవారం నార సింహుడి రథోత్సవం వైభ వంగా జరిగింది. ఉదయం సుప్రభాతసేవతో మొదలు కుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వేదమంత్రాల నడుమ చిలమత్తూరు పురవీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవ విగ్రహా లను రథంపై వుంచి రథోత్సవాన్ని నిర్వహిం చారు. యు వకులు గోవిందా ..గోవి ందా ..జైశ్రీరా మ్ అంటూ రథాన్ని లాగారు. దీంతో కోలాహల మధ్య సందడి వాతావరణం నెలకొంది. రథోత్సవాన్ని తిలకించేందుకు మండలం నుండే కాకుండా పొరుగు రాష్ట్రం కర్ణాటక నుండి పెద్దఎత్తున భక్తులు హాజరుకావడంతో మండల కేంద్రం భక్తజన సంద్రంగా మారింది. మహిళలు రథం చక్రాలకు కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కలు తీర్చుకున్నారు. రథోత్సవ కార్యక్ర మానికి వైసిపి అభ్యర్థి దీపిక, వైసిపి నాయకులు వేణురెడ్డి, పురుషోత్తంరెడ్డి, పురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, నవీన్‌నిశ్చల్, మధుమతితో పాటు స్థానిక నాయకులు, టిడిపి నుండి పురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారధి, శ్రీనివాసరావు, స్థానిక టిడిపి నాయకులు, మండల అధికారులతో పాటు సిఐ ఈరన్న, ఎస్ఐ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్లివిరిసిన సేవాభావం :** రథోత్సవం సందర్భంగా సేవాభావం వెల్లివిరిసింది. వైసిపి నాయకుడు లక్ష్మీనారాయణయాదవ్, రాయలసీమ బలిజ సంఘం, వేమనరెడ్డి సంఘం, 1981-82 సంవత్సరానికి చెందిన 10వతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో విడివిడిగా అన్నదాన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. దీంతో పాటు కొంత మంది దాతలు మజ్జిగ, శీతలపానీయాలను భక్తులకు అందచేశారు.

# కళ్యాణదుర్గం అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం - అమిలినేని



కార్యక్రమంలో మాట్లాడుతున్న అమిలినేని



కార్యక్రమంకు హాజరైన ప్రజలు కార్యకర్తలు

బ్రహ్మసముద్రం మార్చి 25 ప్రభాతవార్త,
కళ్యాణదుర్గం అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యంఅని కళ్యా ణదు ర్గం తెదేపా అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మండలం లోని బొమ్మగానిపల్లి తాండాలో హోలీ సందర్భంగా మాజిసర్పంచ్ తిమ్మప్ప చౌదరి ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్య అథిదిగా హాజరైన అమిలి నేనికి బొమ్మ గానిపల్లి తాండా ప్రజలు కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు గ్రామ వీధులవెంట ఊరేగింపుగా సాగిన అమిలినేనికి పూలవర్షం కురిపిం చారు తాండాలో లంబాడీల ఆటలతో స్వాగతం పలకగా కులదైవం అయిన సేవాలా ల్‌ని దర్శించుకొన్న అనంతరం కార్యక్రమంలో అమిలినేని సురేంద్ర బాబు కుమారుడు యశ్వంత్ మాట్లాడుతూ కళ్యాణదుర్గంలోని ప్రజలు తాగు,సాగునీరు,విధ్యా,ఉద్యోగ అవకాశాలు.మహిళా రక్షణ అందించడమే లక్ష్యంగా ముందుకుసాగుతాం అన్నారు.అనంతరం సురేంద్రబాబు మా ట్లాడు తూ తాండా వాసులు ఇంతఘనంగా స్వాగతం పలికిన కార్యకర్తలకు, నాయ కులకు ,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కళ్యాణదుర్గం అభివృద్ధి బాట లో నడవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నా రు.న న్ను నమ్మి కళ్యాణదుర్గం తెదే పాపా ర్టీ టికెంట్ నకు ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలిపారు కార్యకర్తలు నాయకులు సమన్వయంతో నన్నుగెలిపిస్తే అభివృద్ధికి నోచుకోని కళ్యాణ దుర్గంను అభివృద్ధిచేసి చూపిస్తానని అన్నా రు.ఈ కార్యక్రమంతో కన్వినర్ శ్రీరాము లు, సుబాన్,నాగిరెడ్డిపల్లి వెంకటే శులు, రాయల మంజునాథ, కన్నేపల్లి రాజన్న, పిల్లలపల్లి వెంకటేశులు, చిత్తప్ప, దండు సత్య నారాయణ, గొంచిరె డ్డిపల్లి వన్నూరుస్వామి, కోనా పురం సర్పంచ్‌భర్త మల్లికార్జున, తదిరరులు కార్యకర్తలు నాయకులు పాల్గోన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న సీఎం జగన్‌కు అండగా నిలవండి
## -అర్బన్‌ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 25 ప్రభాతవార్త
రాష్ట్రంలో కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హతప్రామాణికంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహ న్‌రెడ్డికి మరోమారు అండగానివాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకరటరామిరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని 1, 4 డివిజన్ల పరిధిలో సోమవారం ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలోభాగంగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంత ఇంటింటికీ వె ళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98శాతంపైగా అమలు చేశారని గుర్తుచేశారు.

కోవిడ్ వంటి సమయంలో సైతం ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. అనంతపురంనగరంలో గతంలో ఎన్నడూలేని రీతిలో రూ.850 కోట్లకుపైగా ఖర్చు చేసి ప్రధాన రహదారుల తోపాటు అంతర్గత రహదారులు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధితోపాటు మౌలిక వసతులు పెంపొందించామన్నారు. మీ కళ్లముందేజరిగిన అభివృద్ధి మీ కుటుంబాలకు అందించిన సంక్షేమాన్ని గుర్తించి వైసీపీకి ఓటు వేసి ఆశీర్వాదించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీనేతలు పాల్గొన్నారు.

# వైసీపిది రైతు భక్షక ప్రభుత్వం - మాజీమంత్రి పల్లె
## - టిడిపి అధికారంలోకి రాగానే ఏటా ప్రతి ఏటా 20వేలు పంటసాయం



ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త
తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతుకు ఏటా 20వేల పంట పెట్టుబడిసాయం అందజేస్తామని మాజిమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, పేర్కొన్నారు.ఆదివారం పుట్టపర్తి నియోజ కవర్గం పుట్టపర్తి రూరల్ మండలం బొంతలపల్లి,కంబాల పర్తి,గ్రామాల్లో మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల జగన్ పాలనలో సుమారు 35వేల మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మ హత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.వైసీపి ది రైతు భక్షక ప్రభుత్వ మని ఆయన విమర్శించారు.కనీసం రైతుల సబ్సిడితో అందించే స్పింకర్లు, డ్రిప్పు లు,ఎరువులు,ట్రాక్టర్లు కూడా అందించలేని దుస్థితిలో ఈ వైసీపి ప్రభుత్వం ఉందని విరుచుకపడ్డారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న వెసీసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఈ ఐదేళ్లల్లో చేసింది మాత్రం ప్రజాదోపిడి అని ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.శ్రీభగవాన్ సత్యసాయి బాబా నడయాడిన ఈ పవిత్రమైన పుట్టపర్తి గడ్డను అపవిత్రం చేశాడని ఈ పాపం ఊరకనే పోదన్నారు.డబ్బుకు కక్కుర్తి పడిన ఆయన స్వంత పార్టీ కార్యకర్తల్ని కూడా వదలలేదన్నారు. అలా ంటి అవినీతి ఎమ్మెల్యే పవిత్రమైన పుట్టపర్తి గడ్డకు అవసర మా అని ప్రజలను ప్రశ్నిం చారు.పుట్టపర్తి నియోజ కవ ర్గాన్ని అపవిత్రం చేసిన అరా చక వైసీపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బారినుండి కాపాడా లంటే ఈ ఎన్నికల్లో తెదేపా సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూ రరెడ్డిని గెలిపించాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశే ఖర్,టిడిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీరామ్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు ,కృష్ణ,బాబు, బొమ్మయ్య, దేవేంద్ర, మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు, మహిళలు, అభి మాను లు, ప్రజలు పెద్దసం ఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతినిలయంలో ఘనంగా హోలీ సంబరాలు




నాటికలోని సన్నివేశం



గీతాలాపన చేస్తున్న ప్రశాంతి భజన బృందం

పుట్టపర్తి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త
పుట్టపర్తి ప్రశాంతినిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.హోలీ పండుగ పురస్కరించుకొని బీహార్ నుండి పర్తియాత్రగా విచ్చేసిన వందలాది మంది సాయి భక్తులు సత్యసాయి అష్టోత్తర శతనామావళిని పఠించి మహసమాధికి నివాళు లర్పించారు.ప్రశాంతి భజన బృందం ప్రత్యేక సంగీత విభావరిని ఆలపిం చారు.తిరిగి సాయంత్రం బిహార్ బాలవికాస్ విద్యార్థులు 'ప్రేమ్ భక్తి పర్వ్' పేరుతో ప్రదర్శించిన నాటక, నృత్యరూపకం ఎంతగానో అకట్టు కుంది.ఈ నాటికలో పండుగ విశిష్ట తను తెలుపుతూ ప్రదర్శించిన ఘటం చూప రులను కట్టిపడేసింది. అనంతరం విదార్థులకు ట్రస్ట్ వర్గాలు వస్త్రాలను బహు కరించారు.అనంతరం మంగళహరతితో వేడుకలు ముగిశాయి.ఈ కార్య క్రమంలో బాలవికాస్ విద్యార్థులు, సా యి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.